## 1st April 2022:

Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, acted as Resource person in a National webinar on " Ethics & Integrity in life and Research " conducted by st. Joseph's College on 1st April 2022 through online. She spoke on the subject " Ethics for a successful life. " Miss. Y. ANASUYA DEVI, PO Unit-II of this college participated in the webinar.




a Lakshmi


asuya Yeleswarapu


In-call messages
Ms. K. Prameela Rani St Joseph`s Vizag 10...
Excellent session mam.
19AG801 VAISHNAVI BANDARU 10 min
Thank you soo much ma'am for the motivation by your speech mam
20AH984 BBC Sapana Kumari 9 min
Thank you so much for the speech mam.
20AH987 BBC Mythili 8 min
Thank you so much for such a wonderful speech mam ... It motivated us a lot and made us learn what a success means
20AH1011BBC Thrinayani deva 8 min
Thank you so much ma'am for the excellent speech.
Ms. K. Prameela Rani St Joseph`s Vizag 8 min
This session is like introspection to us.Thank you for sharing with us ma'am.
Ms. K. Prameela Rani S
Disconnect and join
You
+74
Send message


Bhagya
Dept. of
A
Akanksha
ma
M
20AH987 BBC
AG801 VAI...
veena









## విలువలతో కూడిన విజయాలు కావాలి.

## ఇ పి ఎస్ భాగ్యలక్ష్మి

విలువలతో కూడిన విజయాలు మన లక్ష్యం కావాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. విశాఖ నగరం కాన్వెంట్ జంక్షన్ వద్దగల సెయింట్ జోసెఫ్స్ కళాశాల బయో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన "నిత్యజీవితంలో పరిశోధనల్లో నైతిక విలువలు" అనే జాతీయ స్థాయి వెబినార్ లో ఆమె రిసోర్స్ పర్సన్ గా మాట్లాడుతూ....విలువలు విజయానికి దారితీస్తాయని అన్నారు. విలువలు పాటించడంవల్ల గౌరవం పెరుగుతుందని, అధికారం వస్తుందని, విశ్వసనీయత సాధించగలమని, ప్రజల్లో ప్రేమాభిమానాలు వెల్లివిరుస్తాయని, కీర్తి- కాంత- కనకం కోరి వరిస్తాయని, శాంతి సౌభాగ్యాలు వర్ధిల్లుతాయని అన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మదర్ థెరీసా లాంటి వారు మరణించిన ప్రజల హృదయాల్లో చిరంజీవులుగా నేటికీ ఉన్నారని, అందుకు కారణం వారు పాటించిన విలువలేనని అన్నారు. ఇదే వెబినార్ లో మేధోసంపత్తి హక్కులు గురించి ఎ. హిమబిందు ప్రసంగించారు. ఈ వేబినార్ ను అధ్యాపకులు డాక్టర్ పి మేరీ అనుపమ, డాక్టర్ మౌసమీ శంకర్ నిర్వహించారు. సెయింట్ జోసెఫ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ షైజీ, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ హేమ. ఐ.క్యూ.ఎ.సి. కో-ఆర్డినేటర్ డా భాస్కర్ సుధ నిర్వాహకులను అభినందించారు. దేశ విదేశాల నుండి సుమారు వంద మందికి పైగా పాల్గొన్నారు.



## 1st April 2022:

NSS volunteers & students of St. Ann's College participated in Essay writing and Drawing competitions conducted by AU women's studies Centre on 1st April 2022.




University Grants Commission
ANDHRA PRADESH WOMEN'S COMMISSION
&
DR.DURGABAI DESHMUKH CENTRE FOR WOMEN'S STUDIES (UGC)
ANDHRA UNIVERSITY
Jointly organizing
Drawing and Essay Writing Competitions on
DISHA app, Safety, Security of Women and Young Girls
As a part of
Awareness Programme on
'SABALA'Empowering Women of Andhra Pradesh
Dt. 1st April 2022
Venue : Dr.Durga Bai Deshmukh Centre for Women's Studies,
Andhra University
Date : 01-04-2022, Time : 10.00 am
Coordinator
Dr.P.Usha
Director, Centre for Women's Studies
Andhra University, VSP



## $5^{th}$ April 2022:

NSS Units of st Ann's Degree college conducted a Seminar on Dr. Babu Jagjeevan Ram on 5th April 2022 on the eve of Dr. Babu Jagjeevan Ram's Birthday . E.P.S.Bhagya Lakshmi, Y.Anasuya Devi & V.Anjali Devi conducted the seminar. NSS volunteers participated in the programme.











# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం:

ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, వై. అనసూయా దేవి





భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో ఆమె మాట్లాడుతూ... 50 సంవత్సరాలు ప్రజా ప్రతినిధిగా, కార్మిక, రైల్వే, వ్యవసాయ, రక్షణ తదితర శాఖల క్యాబినెట్ మంత్రిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు నిరుపమానమైనవని అన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి మాట్లాడుతూ.. ఆయన కార్మిక మంత్రిగా ఉండగా కార్మిక చట్టాలు వచ్చాయని, వ్యవసాయ మంత్రిగా ఉండగా హరిత విప్లవం వచ్చిందని, రక్షణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇండో-పాక్ యుద్ధం లో భారత్ ఘన విజయం సాధించిందని గుర్తు చేశారు. సదస్సులో శిరీష, కామేశ్వరి, సునీత, వసంత, అలేఖ్య మరియు వెంకట సాయి మాట్లాడారు. అంతా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దివ్య స్మృతికి నివాళులర్పించారు. ఈ సదస్సులో పాల్గొన్న వారికి భాగ్యలక్ష్మి సర్టిఫికెట్లు అందజేశారు. సమాజంలో అట్టడుగు స్థాయి నుండి దేశ ఉప ప్రధాని వరకు ఎదిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను అంతా ఆదర్శంగా తీసుకోవాలని, ఆయనకు భారతరత్న ఇవ్వాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అన్నారు,



చారు.

● మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఈ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి సర్టిఫికెట్లు అందించారు.



**విద్యార్థినులకు సర్టిఫికెట్లు ఇస్తున్న భాగ్యలక్ష్మి, అనసూయాదేవి**

సాక్షి Wed, 06 April 2022
https://epaper.sakshi.com/c/67268008

తదితరులు పాల్గొన్నారు.

**ములగాడ :** స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యాన బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వహించారు. సదస్సులో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు నిరుపమానమైనవని కొనియాడారు. సదస్సులో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, శిరీష, కామేశ్వరి, సునీత, వసంత, అలేఖ్య వెంకట సాయి తదితరులు మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను భాగ్యలక్ష్మి అందజేశారు. బాబూ జగ్జీవన్‌రామ్‌ను అంతా ఆదర్శంగా తీసుకోవాలని, ఆయనకు భారతరత్న ఇవ్వాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి కోరారు.

**గోపాలపట్నం :** గోపాలపట్నం ఇందిరానగర్‌లో

ప్రజాశక్తి Wed, 06 April 2022
epaper.prajasakti.

# గొప్ప సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్

మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని వాడవాడలా నిర్వహించారు. ఆయన చిత్రపటాలు.. విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



రవాణాశాఖ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న డీటీసీ రాజారత్నం, సిబ్బంది

గోపాలపట్నం: 52వ వార్డు శాంతినగర్‌లో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ నివాసంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి వైఎస్సార్ సీపీ నాయకుడు జియ్యాని మారుతి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి వెదుళ్ల శ్రీనివాసరావు, రామకృష్ణ, కంచిపాటి వెంకటరమణ పాల్గొన్నారు.

- బాజీ జంక్షన్ వద్ద తోట పోలమాంబ సేవా సంఘం, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.
- 91వ వార్డులో నాలుగు కుళాయిల వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి టీడీపీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.
- రవాణా శాఖ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఉప రవాణా కమిషనర్ రాజారత్నం, ఆర్టీవో ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు, ఏవోలు విమల, కరుణాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధిదారులు కేవీ ప్రకాశరావు, ఆర్. అనిల్, హరి ప్రసాద్, సహాయ మోటారు వాహన తనిఖీదారులు ఐశ్వర్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ట్రేడ్‌యూనియన్ నాయకులు



శాంతినగర్‌లో బాబూజగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



58వ వార్డులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ లావణ్య

### పారిశ్రామిక ప్రాంతంలో..

మల్కాపురం: మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.

- 58వ వార్డు ములగాడలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు పార్టీ అధ్యక్షుడు గులిగిందల కృష్ణ, ఎదురు అప్పలస్వామి,పెద్దాడ వెంకటరమణ పాల్గొన్నారు.
- 61వ వార్డు ప్రకాష్‌నగర్‌లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ నివాళులర్పించారు. కార్యక్రమంలో 62వ వార్డు కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు, పార్టీ ఏడు వార్డుల ఇన్‌చార్జి దాడి సత్యనారాయణ,మూగి సూర్యనారాయణ పాల్గొన్నారు.
- ఇదే వార్డులో టీడీపీ మైనార్టీ సెల్ ప్రతినిధి ఉరుకూటి డేవిడ్ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.
- మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారి ఈ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారి వై.అనసూయాదేవి సర్టిఫికెట్లు అందించారు.



విద్యార్థినులకు సర్టిఫికెట్లు ఇస్తున్న భాగ్యలక్ష్మి, అనసూయాదేవి



61వ వార్డులో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కొణతాల సుధ

### 61,62 వార్డుల పరిధిలో..

సింధియా: సంఘ సంస్కర్త, మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని జీవీఎంసీ 61, 62వ వార్డు పరిధిలో ఘనంగా నిర్వహించారు.

- హిందూస్తాన్ షిప్‌యార్డ్‌లో ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్, షిప్‌యార్డ్ ఓబీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు, కార్మికులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- జీవీఎంసీ 62వ వార్డు ప్రకాష్‌నగర్ ఏడుగుళ్ల సెంటర్ వద్ద భీమ్‌సేఫ్ ట్రేడ్ యూనియన్ నాయకులు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కాకర రమణ, ప్రెసిడెంట్ అరుగుల ధనుంజయ్‌రావు, సెక్రటరీ అతుకం శెట్టి రామచంద్రరావు పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భీమ్‌సేఫ్ ట్రేడ్ యూనియన్ నాయకులు



జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రంథాలయాధికారి పీవీఎన్‌రాజు

## 6th April 2022:

NSS Volunteers of St.Ann's college got prizes in Drawing competition conducted by AU women studies Centre and AP Mahila commission on 6th April 2022 at YVS Murthy Auditorium SABALA programme.










AUDITORIUM





# వాలంటీర్లకు అభినందనలు..

## చిత్రలేఖన పోటీల్లో సెయింట్ ఆన్స్ కళాశాల వాలంటీర్లు:

ఆంధ్ర విశ్వవిద్యాలయం మరియు రాష్ట్ర మహిళా కమిషన్ సంయుక్తంగా మహిళల రక్షణ పై నిర్వహించిన ఉత్తరాంధ్ర స్థాయి ప్రాంతీయ "సబల" కార్యక్రమంలో మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "దిశా" యాప్ మరియు మహిళా రక్షణపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో సెయింట్ ఆన్స్ కళాశాల వాలంటీర్లు బి.సాయి సుష్మ తృతీయ బహుమతిని. ఎన్. లిఖిత మరియు సి.హెచ్  మణిదీప కన్సోలేషన్ బహుమతులను సాధించారు. వీరికి మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ పి. ఉష ప్రశంసాపత్రాలను. మెమెంటో లను బహూకరించారు. ఈ సందర్భంగా గురువారం  వీరిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు భాగ్యలక్ష్మి. అనసూయాదేవి. ఇతర అధ్యాపకులు. వాలంటీర్లను అభినందించారు,





# ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లకు అభినందనలు



**వలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేస్తున్న భాగ్యలక్ష్మి, అనసూయాదేవి**

**మల్కాపురం:** సబల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళల రక్షణపై ఉత్తరాంధ్ర స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ప్రతిభ చాటుకున్నారు. వీరిని నిర్వాహకులు జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ఈ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి గురువారం అభినందించారు.

సాక్షి
Fri, 08 April 2022
https://epaper.sakshi.com/c/67310083

ABN ఆంధ్రజ్యోతి

# ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు అభినందనలు

**మల్కాపురం, ఏప్రిల్ 7:** ఆంధ్ర విశ్వవిద్యాలయం, రాష్ట్ర మహిళా కమిషన్ మహిళల రక్షణపై నిర్వహించిన సబల కార్యక్రమంలో దిశ యాప్, మహిళ రక్షణపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లుప్రతిభ చాటారు. సాయి సుష్మ తృతీయ బహుమతిని, ఎన్.లిఖిత, సీహెచ్ మణిదీప కన్సోలేషన్ బహుమతులను పొందారు. వీరిని ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమకుమారి, ఎన్ఎస్ఎస్ అధికారులు భాగ్యలక్ష్మి, అనసూయదేవి తదితరులు అభినందించారు. అనంతరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్, రిస్క్ కమ్యూనికేషన్ అండ్ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఆరోగ్య పరిరక్షణపై ప్రచారం చేశారు పౌష్టికాహారం, కొవిడ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివరించారు. విద్యార్థులను జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అభినందించారు.

Date : 08/04/2022 EditionName : Visakhapatnam PageNo : 9

శ్రీనివాసరావు పాల్గొన్నారు..

# సెయింట్ ఆన్స్ వాలంటీర్లకు అభినందనలు

**ప్రజాశక్తి -ములగాడ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం, రాష్ట్ర మహిళా కమిషన్ సంయుక్తంగా మహిళల రక్షణపై నిర్వహించిన ఉత్తరాంధ్ర స్థాయి ప్రాంతీయ 'సబల' కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "దిశా" యాప్, మహిళా రక్షణపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో సెయింట్ ఆన్స్ కళాశాల వాలంటీర్లు బి.సాయి సుష్మ తృతీయ బహుమతిని, ఎన్.లిఖిత, సి.హెచ్.మణిదీప కన్సోలేషన్ బహుమతులను సాధించారు. వీరికి మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ పి.ఉష ప్రశంసాపత్రాలను, మెమెంటో లను బహూకరించారు. ఈ సందర్భంగా వీరిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు భాగ్యలక్ష్మి, అనసూయాదేవి, ఇతర అధ్యాపకులు, వలంటీర్లు అభినందించారు.

ప్రజాశక్తి Fri, 08 April 2022
epaper.prajasakti.com/c/67310359

ఈనాడు
epaper.eenadu.net

## చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ

సింధియా, న్యూస్‌టుడే: మహిళా రక్షణపై ఏయూలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విజేతలుగా నిలిచిన సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు గురువారం జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈనెల 6న నిర్వహించిన పోటీల్లో బి.సాయిసుస్మిత జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి, ఎస్.లిఖిత, సీహెచ్.మణిదీప కన్సొలేషన్ బహుమతులు సొంతం చేసుకున్నారని ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ తెలిపారు.



ప్రశంసాపత్రాలు అందిస్తున్న దృశ్యం

Date : 08/04/2022
EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM )
PageNo : 0[illegible]

## 7th April 2022:

Door to door Health awareness Campaign conducted by NSS Units of st Ann's College on the eve of World Health day.










# ఆరోగ్యంపై సెయింట్ ఆన్స్ వాలంటీర్ల అవగాహన:

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం మల్కాపురం స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం మరియు రిస్క్ కమ్యూనికేషన్ & కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్ ప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్యంపై వాలంటీర్లు ఇందిరా కాలనీ లో ఇంటింటా ప్రచారం చేశారు. పౌష్టికాహారం. కోవిడ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు. నీరు కలుషితం కావడం వల్ల వచ్చే డయేరియా. వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలైన అంశాలపై ప్రచారం చేశారు. స్థానిక మహిళలు ఈ ప్రచారం పట్ల ఆసక్తిని కనబరిచారు. ప్రచారానికి ముందు సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయదేవి వాలంటీర్లకు తగిన శిక్షణ ఇచ్చారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రాధాన్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అభినందించారు,





ఈనాడు
epaper.eenadu.net

జనతాకాలనీ(సింధియా), న్యూస్‌టుడే : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు గురువారం కొండవాలు జనతాకాలనీ ప్రాంతాల్లో పర్యటించి.. స్థానికులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఎన్‌ఎస్‌ఎస్ పీవో వై.అనసూయదేవి పర్యవేక్షించారు. ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ వాలంటీర్లను అభినందించారు.

Date : 08/04/2022
EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM )
PageNo : 08

## ఆరోగ్యంపై అవగాహన

మల్కాపురం : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, రిస్క్ కమ్యూనికేషన్ అండ్ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్యంపై పలువురికి అవగాహన కల్పించారు. 60వ వార్డు పరిధి ఇందిరాకాలనీ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి వారి ఆరోగ్య సమస్యలను కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు తెలుసుకున్నారు. పలు వ్యాధులు రాకుండ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, కళాశాల ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి పాల్గొన్నారు.



గొల్ల
కొలు

కంచ
వేడు
104

సాక్షి
Fri, 08 April 2022
https://epaper.sakshi.com/c/67310140

# ఘనంగా అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

**అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవాన్ని గురువారం జిల్లాలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.**

**కంచరపాలెం :** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యాన అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవాన్ని మురళీనగర్‌లోని వానప్రస్థ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలోని వృద్ధుల కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కెకెవి బులికృష్ణ హాజరై ప్రసంగించారు. అనంతరం వృద్ధ ఆశ్రమంలోని వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ నాయుడు, ఎల్డర్ లైన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఎంవిపి కాలనీ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గ్రీన్ క్లైమేట్ టీం ఆధ్వర్యాన గురువారం జాలరి పేట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతం యూనివర్శిటీ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మాలతి, గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపకులు జె వి రత్నం పాల్గొన్నారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రాంతీయ సలహాదారు




వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కెకెవి.బులికృష్ణ

సమక్షంలో భారతదేశం అంతటా యువ నాయకుల నిర్మాణాత్మక ఆరోగ్య ప్రణాళిక ద్వారా కోవిడ్- 19 ఆరోగ్యం, అసమానతల అవసరాన్నితెలియజేస్తూ సిఐఐ యంగ్ ఇండియన్స్ నేషనల్ చైర్మన్ రౌనక్ గోయల్ సిఐఐ యంగ్ ఇండియన్స్ ప్లెడ్జ్ ఫర్ హెల్త్‌పై సంతకం చేశారు.

**ములగాడ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం, రిస్క్ కమ్యూనికేషన్, కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్ ప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యాన ఆరోగ్యంపై వాలంటీర్లు ఇందిరా కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పౌష్టికాహారం, కోవిడ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డయేరియా, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రచారం చేశారు. ప్రచారానికి ముందు సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయదేవి వాలంటీర్లకు తగిన శిక్షణ ఇచ్చారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ప్రాధాన్యతను తెలిపారు.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం

**ప్రజాశక్తి-కలెక్టరేట్ :** ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించి, ఎప్పటికప్పుడు తగిన టెస్టులు చేయించుకోవాల్సిన అవసరం ఉందని 'అను' ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూరో అండ్ కార్డియాక్ సైన్సెస్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ గోకుల్ రోడ్డులోని 'అను' హాస్పిటల్‌లో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో హాస్పిటల్ ప్రత్యేక [illegible] టెస్టులు చేయించుకోవాలన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ ధరలో అను హాస్పిటల్ 'బాడీ చెకప్ ప్లాన్'లను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ డాక్టర్ ఎంజివి ఆదిత్య, డాక్టర్ సందీప్, డాక్టర్ సునీత, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## 11th April 2022:

Celebrated Mahatma Jyotiba Phule Jayanthi celebrationsn on 11th April 2022. A group discussion was conducted by NSS Units of st Ann's College on Jyotiba Phule life. E.P.S.Bhagya Lakshmi, Y.Anasuya Devi & V.Anjali Devi conducted the programme.











# జ్యోతిబా పూలే గొప్ప సంఘ సంస్కర్త

## జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి...

జ్యోతిబా ఫూలే గొప్ప సంఘ సంస్కర్త అని, ఆధునిక భారత సమాజ నిర్మాణంలో ఆయన సేవలు మరువలేనివని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా ప్రసంగిస్తూ -- జ్యోతిబా ఫూలే అణగారిన వర్గాలకు అభ్యున్నతికి, స్త్రీ విద్యకు, అంటరానితన నిర్మూలనకు పాటుపడ్డారని, ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయదేవి మాట్లాడుతూ... జ్యోతిబా ఫూలే రాసిన "గులాంగిరి" పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని అన్నారు. అనంతరం వాలంటీర్లు గ్రూపులుగా ఏర్పడి జ్యోతిబా పూలే బాల్యం, విద్య, సావిత్రిబాయి ఫూలే సేవలు, సంఘ సంస్కరణ, అంటరానితనం నిర్మూలన, సత్యశోధక్ సంఘ్ చేసిన పనులు తదితర అంశాలపై చర్చలు జరిపి తమ అభిప్రాయాలను తెలియజేశారు. చర్చ కార్యక్రమాన్ని అనసూయదేవి సమన్వయ పరిచారు. చర్చలో ప్రతిభ చూపిన వారిని భాగ్యలక్ష్మి అభినందించారు,



ఈనాడు
epaper.eenadu.net

# ఫులే జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శం



ఫులే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి, నాయకులు

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా ఫులే జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. బీసీరోడ్డు వైకాపా కార్యాలయం వద్ద సోమవారం బీసీ సెల్ ఆధ్వర్యంలో ఫులే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల వివక్షతపై పోరాడి అన్ని వర్గాలకు సమన్యాయం చేశారన్నారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సంపంగి ఈశ్వరరావు, ఎస్సీ సెల్ కార్యదర్శి మార్టుపూడి పరదేశి, సభ్యులు పాల్గొన్నారు. ★ తెదేపా కార్యాలయంలో పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెదేపా విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు గందం శ్రీను, జగన్, పల్లా శ్రీను, వాసు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

★ 76వవార్డు హౌసింగ్‌బోర్డుకాలనీలో బహుజన సమాజ్ వాజ్ పార్టీ(బీఎస్పీ) కార్యాలయంలో నాయకుడు సవరల రమేష్, కె.అన్నవరం, తాతారావు, నవీన్ ఫులే చిత్రపటానికి పూలమాలలు వేశారు. ★ పెదగంట్యాడ వుడాకాలనీలో బీసీ సెల్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండిబోయిన లక్ష్మి, బీసీ సెల్ సభ్యులు పాల్గొన్నారు.



తెదేపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పల్లా, కార్పొరేటర్లు



భాజపా ఓబీసీ మోర్చా నాయకుల నివాళి

ఉక్కునగరం: ఉక్కు ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలిలోని ఫులే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సంఘ అధ్యక్షుడు కోమటి రవిశంకర్, నెల్లిఅప్పలరాజు, నక్క వెంకటరమణ, పిల్లి చంద్రరావు, శ్రీనివాస్, స్వామి, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: కూర్మన్నపాలెం కూడలిలోని ఫులే విగ్రహానికి భాజపా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి బొండా యల్లాజీరావు, నాయకులు జి.రమణారావు, బొండా శ్రీదేవి, ఎం.రామలక్ష్మి, కె.వరలక్ష్మి, కృష్ణంరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అప్పికొండ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో వైకాపా గాజువాక ఇంఛార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 87వ వార్డు ఇంఛార్జి కోమటి శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు. 87వ వార్డు వైకాపా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి బొడ్డ గోవింద్ ఫులే చిత్రపటానికి నివాళి అర్పించారు.



పెదగంట్యాడ బీఎస్పీ కార్యాలయంలో..



ఉక్కు ఓబీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..



షిప్‌యార్డు గేటు వద్ద...

సింధియా, న్యూస్‌టుడే: హిందుస్థాన్ షిప్‌యార్డులో సోమవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గేటు వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ఓబీసీ సంఘ లైజనింగ్ అధికారి వీజీవీ సదాశివరావు, డీజీఎం హెచ్‌ఆర్ కె కోటేశ్వరరావు, ఓబీసీ సంఘం గౌరవ అధ్యక్షులు కె.గణేష్ ఫులే చిత్రపటానికి నివాళి అర్పించారు. సంఘం సభ్యులు వి.రామకృష్ణ, ఎన్.ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు. ★ సెయింట్‌ఆన్స్ కాలేజీలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి ఫులే జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ★ 61వ వార్డు సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ నగర సహాయక కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ పాల్గొని నివాళి అర్పించారు. నాయకులు జి.రాంబాబు, అప్పారావు, సత్తిబాబు పాల్గొన్నారు.

Date : 12/04/2022 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo : 08

ఈనాడు
epaper.eenadu.net

న్నారు. ★ సెయింట్‌ఆన్స్ కాలేజీలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి ఫులే జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ★ 61వ వార్డు సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ నగర సహాయక కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ పాల్గొని నివాళి అర్పించారు. నాయకులు జి.రాంబాబు, అప్పారావు, సత్తిబాబు పాల్గొన్నారు.

Date : 12/04/2022 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM ) PageNo : 08

**12th April 2022:**

Preparation and Demonstration of Mehandi designs as part of Skill development project work conducted by NSS & department of Public Administration at st Ann's College for 2nd B. A. students on 12th April 2022. Miss. E.PS. BHAGYA LAKSHMI, &Y. ANASUYA DEVI Conducted the programme. Lakshmi Devi Madam and Lakshmi Tulasi Madam acted as the judges.
















# మెహందీ ఒక కళ మరియు నైపుణ్యం:
# - ఇపీఎస్ భాగ్యలక్ష్మి

చేతులపై, కాళ్ళపై వేసే చిత్రలేఖనమే మెహందీ అనీ, ఇది ఒక కళ మరియు నైపుణ్యమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో బుధవారం ప్రభుత్వ పాలన శాస్త్రం ప్రాజెక్టు వర్క్ లో భాగంగా ద్వితీయ సంవత్సరం బి. ఎ. విద్యార్థినిలకు మెహందీ తో అందంగా చేతులను తీర్చిదిద్దడంలో శిక్షణ ఇచ్చారు. పదిమంది విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొని అనేక మంది అధ్యాపకులు, విద్యార్థినుల చేతులకు మెహందీ పెట్టారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ పాలన శాస్త్రం అధ్యాపకురాలు వై.అనసూయా దేవి నిర్వహించి, మాట్లాడుతూ...మెహందీ కూడా ఒక స్వయం ఉపాధి శిక్షణ కోర్సు అనీ, ఇది లాభసాటి ఔత్సాహిక కార్యక్రమమని అన్నారు. ఈ మెహందీని అరబ్బులు, పర్షియన్లు కూడా ఇష్టపడతారని, ఇండియాలో శుభకార్యాలలో స్త్రీలు దిష్టి తగలకుండా ఉండడానికి మెహందీ పెట్టుకొంటారని అన్నారు. బ్యూటీ పార్లర్ లలో మెహందీ ఒక ప్రముఖ విభాగం అని అన్నారు. ఇందులో పువ్వుల డిజైన్లు, అర్థ చంద్రాకార డిజైన్లు. గణిత శాస్త్రంలోని జామెట్రీ కి చెందిన డిజైన్లు మొదలగు అనేక రకాలు ఉన్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు శ్రీమతి లక్ష్మీదేవి, జువాలజీ అధ్యాపకురాలు శ్రీమతి లక్ష్మి తులసి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు,







**14th April 2022:**

NSS Units of st Ann's College conducted Baba Saheb Ambedkar Jayanthi.





నేడు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి
(14, ఏప్రిల్ 1891)
సమసమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి,
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న
డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా
వారికివే మా ఘన నివాళులు.
Bhagyalakshmi EPS
District Programme Officer , NSS




నేడు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి
(14,ఏప్రిల్ 1891)
అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి...
అస్తిత్వ ఉద్యమాలకు దశదిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత...
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న
డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా
ఆ మహనీయుని ఆశయ సాధనకై పునరంకితమవుదాం..!
BHAGYALAKSHMI EPS
District Programme Officer, NSS

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# గొప్ప మేధావి మరియు కార్యసాధకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్:

## జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి




**ములగాడ.న్యూస్99.ఏప్రిల్ 14:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధావి మరియు కార్యసాధకుడు అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గురువారం స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం వాలంటీర్లను. యువతను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ...అంబేద్కర్ కొన్నివేల పుస్తకాలను చదివి, అర్థం చేసుకుని, విశ్లేషించి, పరిశోధనాత్మక వ్యాసాలు వ్రాసిన మేధావి అనీ, కేవలం మాటలకు పరిమితం కాకుండా ఆదర్శాలను ఆచరణలో పెట్టే వరకు విశ్రమించని కార్యసాధకుడు అనీ అన్నారు. యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని విజ్ఞానవంతమైన నవ సమాజ నిర్మాణానికి సిద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయదేవి మాట్లాడుతూ...అంబేద్కర్ గురించి తెలుసుకోవాలంటే ఆయన రాసిన గ్రంథాలను చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత శ్రీ ఉడతా రామారావు మరియు జాతీయ సేవా పథక వాలంటీర్లు పాల్గొన్నారు,

# కార్యసాధకుడు అంబేడ్కర్

మల్కాపురం: భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కార్యసాధకుడు అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఈ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు.అంబేడ్కర్ జయంతి సందర్భంగా మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ అంబేడ్కర్ కొన్ని వేల పుస్తకాలు చదివి, విశ్లేషించి,పరిశోధనాత్మక వ్యాసాలు రాసిన మేధావి అని కొనియాడారు. కార్యక్రమంలో అంబేడ్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత రామారావు పాల్గొన్నారు.

సాక్షి Fri, 15 April 2022
https://epaper.sakshi.com/c/67459366

మల్కాపురం: భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధావి, కార్యసాధకుడు అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జాతీయ సేవా పథకం వలంటీర్లను, స్థానిక యువతను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని విజ్ఞానవంతమైన నవ సమాజ నిర్మాణానికి సిద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత శ్రీ ఉడతా రామారావు, జాతీయ సేవా పథక వాలంటీర్లు పాల్గొన్నారు.

**22nd April 2022:**

World Earth day celebrations at st Ann's College conducted by NSS Units of st Ann's College on 22nd April 2022. Miss. E.PS. BHAGYA LAKSHMI, &Y. ANASUYA DEVI Acted as the Resource persons.






PURE
FOR
SEE GOD
MATHEW-5:8

# ధరిత్రిని కాపాడుకుందాం: ఇపిఎస్ భాగ్యలక్ష్మి

ఈ నేలను కాలుష్యం నుండి, చెట్లను నరికివేయడం బారి నుండి, నీటిని వృధా చేయడం నుండి కాపాడుకుందాం అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ.... ఆధునిక సాంకేతికత, అభివృద్ధి పేరుతో ఈ నేలను నాశనం చేయడం తగదని అన్నారు. కాలుష్యాన్ని నివారించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని కనీస స్థాయికి తగ్గించాలని, ఆ దిశగా జాతీయ సేవా పథకం కార్యకర్తలు ప్రజల్లో చైతన్యం తేవాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి మాట్లాడుతూ.... మహాత్మాగాంధీ చెప్పినట్లుగా మనమందరం ఈ భూమికి అతిథులుగా వచ్చామని, అతిథులకు ఏ వస్తువును నాశనం చేసే హక్కు లేదని అన్నారు. ఈ ప్రపంచంలోని వనరులను శ్రద్ధగా ఉపయోగించి ముందు తరాలకు అందించడమే మన బాధ్యతని అన్నారు. ఈ సమావేశంలో జాతీయ సేవా పథకం కార్యకర్తలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.




# ధరిత్రి సంరక్షణ అందరి బాధ్యత

## వరల్డ్ ఎర్త్ డే సందర్భంగా ర్యాలీలు, వాక్‌థాన్



సిరిపురంలో వాక్‌థాన్‌లో పాల్గొన్న కార్యకర్తలు, ప్రజలు

**ప్రజాశక్తి- సిరిపురం:** ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా శుక్రవారం సిరిపురం జంక్షన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా జైల్ రోడ్డు దగ్గర విమెన్ కాలేజీ వరకు ప్లకార్డులతో వాక్‌థాన్ నిర్వహించారు. మట్టి సంక్షోభంపై దృష్టి సారించాలని, ధరిత్రి సంరక్షణ అందరి బాధ్యతంటూ స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పించాయి. వాక్‌థాన్‌లో పిల్లలు, పెద్దలు, వృద్ధులు పాల్గొని మట్టిని రక్షించే ఉద్యమానికి సంఘీభావం తెలియజేశారు. మట్టిని రక్షించు థీమ్ పాటకు ఎంతో ఉల్లాసంగా చేసిన నృత్యం అందర్నీ ఆకట్టుకుంది. ఈ క్రమంలో గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కాలేజీ, వివిఎస్ క్రిష్ణ కాలేజ్ స్టూడెంట్స్ వాక్‌థాన్‌లో పాల్గొన్నారు.

**ములగాడలో..**

**ములగాడ :** చెట్లను నరికివేయడం, నీటిని వధా చేయడంవంటి చర్యల ద్వారా వాతావరణ సమతుల్యతను దెబ్బతీసే చర్యలు మానుకుందామనిజాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం



ములగాడలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు



తగరపువలసలో నిర్వహించిన అవగాహన ర్యాలీ

నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి కార్యకర్తలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

**తగరపువలసలో..**

**తగరపువలస** : ధరిత్రి దినోత్సవం సందర్భంగా స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్ ర్యాలీని ప్రారంభించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్ర లేఖన, పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహించారు.

ఈనాడు
epaper.eenadu.net

పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి వ్యవసాయం, పాలి
థిన్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు.
సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం
సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహించిన ధరిత్రీ
దినోత్సవంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం
జిల్లా అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, పీవో వై.
అనసూయదేవి, వాలంటీర్లు పాల్గొన్నారు.
కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : విజ్ఞాన్
మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో
మొక్కలు నాటారు. ప్రిన్సిపల్ సుధాకర్, అకడమిక్
డైరెక్టర్ ఎ.శేషారావు, డీన్ రవీంద్ర, ఎన్ఎస్ఎస్
పీవో సుహాసిని పాల్గొన్నారు.

Date : 23/04/2022 EditionName :
ANDHRA PRADESH
( VISAKHAPATNAM ) PageNo : 08

**25th April 2022:**

Miss. E.PS. BHAGYA LAKSHMI, &Y. ANASUYA DEVI along with other faculty members participated in a Workshop on " Building the Competencies of Teachers in Blended learning " conducted by M.V.R Degree and P. G. College, Gajuwaka, Visakhapatnam on 25th April 2022.









# అధ్యాపకులు సామర్థ్యాలను పెంచుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న సెయింట్ ఆన్స్ కళాశాల అధ్యాపకులు

మల్కాపురం: నూతన, సమ్మిళిత బోధన పద్ధతుల ద్వారా అధ్యాపకులు తమ నైపుణ్యాలను, శక్తిసామర్థ్యాలను పెంచుకోవాలని ప్రఖ్యాత విద్యావేత్త ఆచార్య కె.శ్రీనివాస్ అన్నారు. రామచంద్రనగర్‌లోని ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కోవిడ్ నేపథ్యంలో ఆన్‌లైన్ బోధనకు ప్రాముఖ్యత వచ్చిందన్నారు. ప్రస్తుత అధ్యాపకులు పూర్తిగా డిజిటల్ పద్ధతులపై ఆధార పడకూడదన్నారు.సాంప్రదాయక మరియు ఆధునిక బోధన పద్ధతులను మిశ్రమం చేసి ఉపయోగించాలని సూచించారు.కార్యక్రమంలో ఎం.వి.ఆర్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.రామారావు, ప్రిన్సిపాల్ బాలకృష్ణ పాల్గొన్నారు.

సాక్షి
Tue, 26 April 2022
https://epaper.sakshi.com/c/67665335

epaper.eenadu.net

## 'బోధనలో ఆధునిక పద్ధతులు అనివార్యం'

శ్రామికనగర్(గాజువాక), న్యూస్‌టుడే: విద్యా బోధనలో ప్రాచీన పద్ధతులకు స్వస్తి పలికి ఆధునిక సాంకేతిక విధానాలను అనుసరించిననాడే లక్ష్యాన్ని చేరుకోగలుగుతారని ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్స్ టెక్నాలజీ(ఐసీటీ-దిల్లీ) ప్రొఫెసర్ కె.శ్రీనివాస్ అన్నారు. గాజువాక ఎంవీఆర్ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో సోమవారం ఐసీటీ వర్క్‌షాపు నిర్వహించారు. వివిధ కళాశాలల నుంచి అధ్యాపకులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలన్నారు. కరస్పాండెంట్ డాక్టర్ వి.రామారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్‌వీ కృష్ణ, వై.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Date : 26/04/2022
EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM ) PageN

## అధ్యాపకులు సామర్థ్యాలను పెంచుకోవాలి

ప్రజాశక్తి- ములగాడ : నూతన, సమ్మిళిత బోధనా పద్ధతుల ద్వారా అధ్యాపకులు తమ నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను పెంచుకోవాలని ప్రఖ్యాత విద్యావేత్త ఆచార్య కె.శ్రీనివాస్ సూచించారు. గాజువాకలోని రామచంద్రనగర్‌లో ఎంవిఆర్ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యశాలలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. కోవిడ్ నేపథ్యంలో ఆన్‌లైన్ బోధనా పద్ధతులకు ప్రాముఖ్యత వచ్చిందన్నారు. ప్రస్తుత అధ్యాపకులు సంప్రదాయక, ఆధునిక బోధనా పద్ధతులను మిశ్రమం చేసి ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.రామారావు, ప్రిన్సిపల్ డాక్టర్ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్‌వి.కృష్ణ, సెయింట్ ఆన్స్ కళాశాల సీనియర్ అధ్యాపకులు ఇపిఎస్. భాగ్యలక్ష్మి, వై.అనసూయదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
Tue, 26 April 2022
epaper.prajasakti.com/c

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# అధ్యాపకులు తమ శక్తి సామర్థ్యాలను పెంచుకోవాలి

▸▸ ప్రఖ్యాత విద్యావేత్త మరియు మేధావి ఆచార్య కె శ్రీనివాస్..



**ములగాద.న్యూస్99.ఏప్రిల్ 25:పీజీ** నూతన మరియు సమ్మిళిత బోధనా పద్దతుల ద్వారా అధ్యాపకులు తమ నైపుణ్యాలను, శక్తిసామర్థ్యాలను పెంచుకోవాలని ప్రఖ్యాత విద్యావేత్త మరియు మేధావి ఆచార్య కె శ్రీనివాస్ అన్నారు. స్థానిక గాజువాక లోని రామచంద్ర నగర్ లో ఎంవిఆర్ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన కార్యశాలలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ...కోవిడ్ నేపథ్యంలో ఆన్లైన్ బోధనా పద్ధతులకు ప్రాముఖ్యత వచ్చిందని. సాంప్రదాయక బోధనా పద్ధతులు అయిన ఉపన్యాస పద్ధతి. ప్రశ్నోత్తరాల పద్ధతి మొదలైనవి ప్రాధాన్యతను కోల్పోయాయని అన్నారు. ప్రస్తుత అధ్యాపకులు పూర్తిగా డిజిటల్ పద్ధతులపై గాని. సాంప్రదాయక పద్ధతులపై గాని ఆధార పడకూడదని, సాంప్రదాయక మరియు ఆధునిక బోధనా పద్ధతులను మిశ్రమం చేసి ఉపయోగించాలని అన్నారు. తరగతి గదిలో పాఠం చెప్పడానికి ముందే దానికి సంబంధించిన నోట్స్ ను గాని. వీడియోలు గాని విద్యార్థులకు అందించాలని. విద్యార్థి దాన్ని తెలుసుకుని తరగతి గదికి వచ్చాక ఉన్నత స్థాయిలో అంశాలను బోధించాలని బోధన అనంతరం సంబంధిత అంశాలను విద్యార్థులు మరింత లోతుగా తెలుసుకునేలా వారిని ప్రేరేపించి, అసైన్మెంట్స్ ఇవ్వాలని అన్నారు. అనగా పాఠం చెప్పడానికి ముందు మరియు వెనుక కూడా విద్యార్థి పాఠంపై దృష్టి పెట్టేలా తనకు తానుగా జ్ఞానాన్ని ఆర్జించేలా చేయాలని అన్నారు. ప్రతి అధ్యాపకుడు తాను చెప్పే విషయం పట్ల, భాష పట్ల చక్కటి పట్టు కలిగి ఉండాలని అన్నారు. సమావేశానికి ఎంవిఆర్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి రామారావు అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ వి కృష్ణ, ఎంవిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వర్ రాజు వివిధ కళాశాలల నుండి వచ్చిన అధ్యాపకులు పాల్గొన్నారు. పారిశ్రామిక ప్రాంతం నుండి సెయింట్ ఆన్స్ కళాశాల సీనియర్ అధ్యాపకులు ఇపీఎస్ భాగ్యలక్ష్మి. వై అనసూయదేవి. ఉమా. రోజా. శాంతి. సుధారాణి. త్రివేణి మరియు లక్ష్మీ తులసి ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. వీరందరినీ సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అభినందించారు,